క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఏర్పాటు



ఆలయ కార్యవర్గ సభ్యులు

దుండిగల్: బౌరంపేటలోని అతి ప్రాచీనమైన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అధ్యక్షుడిగా సర్గారి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శంకరప్ప, బింగి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మన్నే శేఖర్‌ముదిరాజ్, కోశాధికారిగా వంపగూడెం ప్రశాంత్‌రెడ్డి, సంస్కృతిక ప్రముఖ్‌గా ఆకుల నర్సింగరావు, సలహాదారులుగా మునిగాల రంగంపెట్, ఎస్.రామచంద్రారెడ్డి, కమిటీ సభ్యులుగా నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అభి వృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు.

జూన్ 2న రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు

సుభాష్‌నగర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినో త్సవం సందర్భంగా జూన్ 2న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు టీపీసీసీ జనరల్ సెక్రెటరీ సొంటిరెడ్డి పున్నారెడ్డి తెలి పారు. ఆసక్తిగల వారు జూన్ 1 లోగా వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచిం చారు. విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు కింద పడి కార్మికుడి మృతి



రఘునాథ్‌రెడ్డి (ఫైల్)

జీడిమెట్ల: పరిశ్రమలోని గోడపై పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి ఓ కార్మికుడు మృతిచెందిన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుం ది. ఎస్ఐ హరీష్ వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్ డివిజన్ ఎస్.ఆర్.నా యక్‌నగర్‌కు చెందిన రఘునాథ్‌రెడ్డి(53) గత రెండు రోజులుగా జీడిమెట్ల ఫేజ్–2లోని వీర ప్రెసిస్ట్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం అతను పరిశ్రమలోని గోడపై నిలబడి పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కిం దపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు దీక్షిత్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలి

కూకట్‌పల్లి: రాష్ట్రంలోని 12 వర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యు లరైజ్ చేయాలని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ప్రతినిధుల డిమాండ్ చేశారు. శనివారం జేఎన్‌టీ యూహెచ్ విశ్వ విద్యాలయంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన వివిధ వర్సిటీల ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగా ణలోని 12 విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న 1335 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని, జేఎన్‌టీయూహెచ్ విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న 260 మందికి పైగా అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సంబంధించిన జీఓ ఎం ఎస్ నెంబర్ 11, 141లను పూర్తి స్థాయిలో అమలు పర్చాలని యూనివర్సిటీ అధికారులను కోరారు. సన్నాహక సమావేశంలోనే రెగ్యులరైజే షన్ ప్రక్రియపై పోరాటానికి కార్యాచరణ రూ పొందించనున్నట్లు తెలిపారు. ఇందుకుగాను స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలి పారు. త్వర లో అన్ని అనుబంధ కళాశాలల అసి స్టెంట్ ప్రొఫెసర్లతో సమావేశం నిర్వహించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని, త్వరలో తేదీలు, కార్యాచరణ ప్రకటించి కార్యక్రమ వివ రాలు వెల్లడిస్తామన్నారు.

సన్మానం



కాంగ్రెస్ నాయకులను సన్మానిస్తున్న గొట్టిముక్కల వెంగళరావు తదితరులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెం గళరావును శనివారం కాంగ్రెస్ పార్టీ బాలా నగర్ డివిజన్ నూతన ప్రధాన కార్యదర్శి వహాజ్, వైస్ ప్రెసిడెంట్ ముప్పూరి బాలరాజు, మాదారి శ్రీను మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని వెంగళరావు శాలువాతో సత్కరించారు. కూకట్‌పలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు బందిగ బాలనర్సింహా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం. తిరు పతయ్య యాదవ్, బండారి ప్రవీణ్‌గౌడ్, చోటా మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

సర్దార్‌పటేల్‌నగర్‌లోని శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో శనివారం గొట్టిముక్కల వెంగళరావు సతీసమేతంగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

‘రెవెన్యూ’లో ప్రకంపనలు

గాజుల రామారం ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు



కూల్చివేసిన అక్రమ నిర్మాణాలు..

- ఇప్పటికే నలుగురు అధికారుల సస్పెన్షన్
- తాజాగా తహసీల్దార్‌కు షోకాజ్ నోటీసులు
- పత్తాలేని కబ్జాదారులు

కుత్బుల్లాపూర్: గాజులరామారం ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలపై మేడ్చల్ జిల్లా కలె క్టర్ అమోయ్ కుమార్ ఇప్పటికే నలుగురు సిబ్బం దిపై చర్యలు తీసుకోగా తాజాగా కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ సంజీవరావుకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ భూముల విషయంలో ఇప్పటికే కబ్జాదారులతో కుమ్మక్కై విదేశాల్లో జల్సా చేస్తూ థాయిలాండ్ పోలీసులకు చిక్కిన తాత్కాలిక వీఆర్ఏ వాసు, కబ్జాదారుల నుంచి ప్లాట్ కు రూ.3 లక్షల చొప్పున వసూలు చేసిన రెవెన్యూ అధికారి పరమేశ్వర్ రెడ్డి, కూల్చివేతలు జరక్కుండా చూస్తామని గూగుల్ పే ఫోన్ పే ద్వారా వసూలు చేసిన వీఆర్ఏలు నాగరాజు, దేవేందర్‌లను ఇప్పటికే జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. తాజాగా తహసీల్దార్ సంజీవ రావుకు షోకాజ్ నోటీసు జారీ చేయడం విశేషం. అయితే ఈ విషయంలో ఆయన ఎలాం టి వివరణ ఇస్తారు.. తదుపరి కలెక్టర్ తీసుకునే చర్యలు చర్చనీయాంశంగా మారింది.



సంజీవరావు, తహసీల్దార్

కబ్జాదారులపై చర్యలేవీ..

గాజులరామారం సర్వేనెంబర్ 307, 329/1, 342లో ప్రభుత్వ స్థలాలతో పాటు ఎస్సీ, హెచ్ఎం డీఏ లకు కేటాయించిన స్థలాలను సైతం కబళించి సొమ్ము చేసుకున్న కబ్జాదారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.. ఈనెల 16న సుమారు 400 అ క్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చి వేసిన విషయం తెలిసిందే. దీంతో వాటిని కొనుగోలు చేసిన పేద మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.. పట్టాలు ఇప్పిస్తాం.. మీకు మేమున్నాం అంటూ.. ప్రభుత్వ స్థలాలను అమ్ముకుని సొమ్ము చేసుకున్న 21 మంది అ క్ర మార్కులు గత ఐదు రోజులుగా పత్తా లేకుండా పోయారు.. వీరి నుంచి స్థలాలు కొనుగోలు చేసి న పేదలు వారి ఇళ్ల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు.

ప్రభుత్వ స్థలాలు అమ్మి జల్సాలు...

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో ఇప్పటికే ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లగా గాజులరామారం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో 2500 అక్రమ నిర్మాణాలు వెలిసి నట్లు గుర్తించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ అందుకు బాధ్యుడైన ఆర్ఐని సస్పెండ్ చేయడం రెవెన్యూ వర్గాల్లో దుమారం రేపింది. ప్రభుత్వ స్థలాలను స్వాహా చేసిన అక్రమార్కులు రెవెన్యూ అధికారులతో కలిసి దాదాపు రూ.375 కోట్ల విలువైన లావాదేవీలు చేశారు. ఇలా వచ్చిన డబ్బుతో విదేశాల్లో జల్సాలు చేశారు. భూముల అన్యాక్రాంతంపై స్పందించిన మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారి అరవింద్ కుమార్ తక్షణమే నిర్మాణాలను కూల్చివేయాలని ఆదేశించడంతో మంగళవారం అధికారులు హడా విడిగా 400 నిర్మాణాలను కూల్చివేసిన విషయం తెలిసిందే.. అయితే వారు కబ్జాదారుల జోలికి మాత్రం వెళ్లడం లేదు.. ప్రభుత్వ నిబంధన ప్రకారం భూ కబ్జాదారులపై కేసులు పెట్టి వారి ఆస్తులను జప్తు చేసే అవకాశం ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావి స్తుంది.. భూ కబ్జాలపై సమగ్ర విచారణ చేపట్టి సంబంధిత రెవిన్యూ అధికారులతో పాటు భూక బ్జాదారులను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఇల్లు కోల్పోయిన నిరుపేద లకు భూ కబ్జాదారుల నుండి డబ్బులు రికవరీ చేసి ఇప్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

మోడల్ కార్పొరేషన్‌గా నిజాంపేట్



నిజాంపేట్‌లో ప్రగతియాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: నిజాంపేట్ కార్పొరేషన్‌ను మోడల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే వివే కానంద్ అన్నారు. శనివారం నిజాంపేట్ కార్పొరే షన్ పరిధిలో ప్రగతియాత్ర చేపట్టిన ఆయన నిజాం పేట్ మేయర్ నీలారెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాప నలు చేశారు. 14వ డివిజన్ పరిధిలోని చైతన్య కాలేజీ నుంచి సిరి ఎన్‌క్లేవ్ కమాన్ వరకు రూ.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, ఆచారి కుంట – బాలాజీ నగర్ పార్క్ వద్ద రూ.25 లక్షలతో నిర్మిం చిన టాయిలెట్స్. రూ.12 లక్షలతో ఓపెన్ జిమ్, రూ.20 లక్షలతో వెంకట్రాయనగర్ పార్కు వద్ద చేపట్టిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌లను ప్రారం భించారు. 13వ డివిజన్ లోని కాస్టల్ టౌన్ హైస్కూ ల్ లేన్‌లో రూ.22 లక్షలతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ, శ్రీ జయ ఎన్‌క్లేవ్ రాఘవరెడ్డి కాలనీ వద్ద రూ.15 లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీలను ప్రారంభించారు. 14వ డివిజన్ పరిధిలో రూ.50 లక్షలతో స్పోర్ట్స్ కాంప్లెక్స్, విజ్ఞాన్ స్కూల్ నుంచి నిజాంపేట్ మెయిన్ రోడ్డు వరకు రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, సిరి ఎన్‌క్లేవ్ లో రూ.25 లక్షలతో కమ్యూ నిటీ హాల్ నిర్మాణ పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కాల నీల్లో ప్రజా అవసరాలకు అనుగుణంగా కోట్ల నిధులు వెచ్చించి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నిజాంపేట్ కార్పొరేషన్ ను మోడల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్ర మంలో అధికారులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యు లు, నాయకులు, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ప్రారంభం

- ప్రగతి నగర్‌లోని హైస్కూల్‌లో గౌతమ్ న్యూరో కేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత న్యూరో మెడికల్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత న్యూరో మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభి నందనీయమన్నారు. ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన గౌతమ్ న్యూరో కేర్ అధి నేత డా. ఉదయ్ గౌతమ్‌ను అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ,సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్యక ర్తలు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం యాదవ్

కుత్బుల్లాపూర్: కొంపల్లి మున్సిపల్ పరిధిలో ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించిన సీఎం కప్–2023 విజేతలకు శనివారం మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ బహుమతులు అం దజేశారు. ఇందులో భాగంగా నిర్వహించిన మహి ళలు, పురుషుల విభాగాల్లో ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లకు సర్టిఫికెట్లు, కప్‌లను అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజేతలుగా నిలిచిన జట్లను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి వారి పేర్లను జిల్లా కలెక్టర్‌కు పంపించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రత్లావత్ గంగయ్య నాయక్ , మున్సి పల్ కమిషనర్ శ్రీహరి, మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ ఉద్యోగుల బదిలీ

జగద్గిరిగుట్ట: జీహెచ్‌యంసీ పలు సర్కిళ్ల పరిధిలో అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ సూపరిటెండెంట్ పనిచేస్తున్న సునందిని గాజులరామారం సర్కిల్‌కు బదిలీ అయ్యారు. అదే సర్కిల్‌లో సూపరిటెండెంట్ పనిచేస్తున్న గిరిబాబు, గాజులరామారం సర్కిల్ సూపరిటెండెంట్ పనిచే స్తున్న జవహర్‌లాల్ అదే స్థానాల్లో కొనసాగ నున్నారు. అల్వాల్ సూపరిటెండెంట్‌గా పని చేస్తున్న హరిబాబు గాజులరామారం సర్కిల్‌కు, మరో సూప రిటెండెంట్ మంజులత కుత్బుల్లాపూర్ సర్కిల్‌కు బదిలీ అయ్యారు. వీరితో పాటు ఏఎంసీలు కూడా బదిలీ అయ్యారు. యూసుఫ్‌గూడకు చెందిన ఉద య్ కుమార్ కుత్బుల్లాపూర్‌కు బదిలీ కాగా, గాజుల రామారం సర్కిల్ లో పనిచేస్తున్న పి శ్రీనివాస్‌రావు అదే స్థానంలో కొనసాగనున్నారు. ఇదే సర్కిల్‌లో పనిచేస్తున్న కె శ్రీనివాస్‌రావు ఖైరతాబాద్ సర్కిల్‌కు బదిలీ అయ్యారు, కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో వెం కటేష్ కార్వాన్‌కు, ప్రమీలా రాథోడ్ మెహదీపట్నంకు బదిలీ అయ్యారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



బీజేపీ నేత భరతసింహారెడ్డిని సత్కరిస్తున్న నిర్వాహకులు

చింతల్: ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వి నియోగం చేసుకుని తమ ఆరోగ్యాలను పరిరక్షించు కోవాలని జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రారెడ్డి అన్నారు. శనివారం చింతల్ డివిజన్, భగత్ సింగ్ నగర్ లోని ప్రభుత్వ పాఠశా లలో కోహెన్స్ లైఫ్ సైన్సెస్, జనహిత సేవా ట్రస్ట్, సంఘ సేవకులు ఆదిత్య కోడి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సం దర్భంగా తారాచంద్రారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజ లకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛం ద సంస్థలు, దాతలు ముందుకు రావడం అభినం దనీయమన్నారు. ఈ సందర్భంగా వివిధ విభా గాలకు చెందిన వైద్య నిపుణులు సుమారు 850 మంది వైద్య పరీక్షలు చేశారు. సూరారం మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యం సౌజన్యంతో రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి



మాట్లాడుతున్న ప్రగతినగర్ మాజీ సర్పంచ్ దయాకర్‌రెడ్డి..

నిజాంపేట్: కుల రహిత, పేదలు లేని సమాజం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆద ర్శప్రాయుడని ప్రగతినగర్ మాజీ సర్పంచ్ దయాకర్ రెడ్డి అన్నారు. సుందరయ్య వర్ధంతిని పురస్కరిం చుకుని శుక్రవారం రాత్రి ప్రగతినగర్‌లోని సుంద రయ్య భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి పాలకులు ప్రజా సమస్యలు పక్కనపెట్టి పదవులే అజెండాగా పనిచేస్తున్నారన్నారు. కుల మతాలకు అతీతంగా భూస్వామ్య వ్యవస్థపై సుందరయ్య అలుపెరగని పోరాటం చేశారన్నారు. నేటికీ పేదలు గూడు, గుడ్డ, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి సమస్యలు పరిష్కరించ డంలో పాలకులు విఫలమయ్యారని, పేదలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహించాల న్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీరాములు, సుందరయ్య భవన నిర్వహణ కమిటీ నాయకులు బాల వెంకటేశ్వరరావు మల్లాచారి, ప్రజా సంఘాల నాయకులు బాలపీరు, వెంకటరాజ్యం, చంద్రశే ఖర్, సిఐటీయు జిల్లా అధ్యక్షుడు అశోక్, రాజశేఖర్, కృష్ణ నాయక్, కొమురయ్య పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన



పూజల్లో పాల్గొన్న నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, అయప్పస్వాములు..

నిజాంపేట్: నిజాంపేట్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో శనివారం శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా విశేష పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి హోమం, కుంభేశ కర్కారికళశ పూజ, నిద్ర కళశ పూజ, శిరస్తత్వ హోమం, బింబ శుద్ధి కళశ పూజ, బింబోధరం, బింబశుద్ధి కళశాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొలన్ చంద్రశేఖర్ రెడ్డి, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ సర్పంచ్ ప్రమీల, కార్పొరేటర్లు ప్రణయ యాదవ్, సురేష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఇంద్ర కుమార్‌దేవ్, ఉంగరాలు శ్రీనివాస్, హరి బాబు, వెంకట్ రెడ్డి, దీపక్, నాయకులు దశరథ్, కుమార్ రెడ్డి, భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఇక్కడ ఏం చేస్తున్నారని అడిగినందుకు..

యువకుడి దారుణ హత్య



పోలీసుల ఆదుపులో నిందితులు

దుండిగల్: ఎవరు మీరు.. ఇక్కడ ఏం చేస్తున్నారని ప్రశ్నించినందుకు ఓ యువకుడిని కత్తితో పొడిచి దారుణంగా హత్య చేసిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కవాడిగూడ కు చెందిన మహమ్మద్ మాజీద్ ఖాన్, దమ్మాయిగూ డకు చెందిన మహమ్మద్ ముద్దాసిర్ అహ్మద్ స్నేహి తులు. మద్యానికి బానిసైన వీరు జులాయిగా తిరు గుతుంటారు. మాజీద్ ఖాన్ గతంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ కేసులో జైలుకు వెళ్లి వచ్చాడు. ఈ నెల 8న అతను గండి మైసమ్మలో నివా సముంటున్న తన తండ్రి మహమ్మద్ బాబా ఖాన్ ఇంటికి వచ్చాడు. అక్కడికి తన స్నేహితుడు ముద్దా సిర్ అహ్మద్‌ను పిలిపించాడు. ఇద్దరు కలిసి డిపోచం పల్లిలోని కుడికుంట చెరువు వద్ద మద్యం సేవిస్తుం డగా అదే సమయంలో మూత్ర విసర్జన చేసేందుకు అక్కడికి వచ్చి వెంకటేష్‌గౌడ్ వారిని చూసి ఎవరు మీరు.. ఇక్కడ ఏం చేస్తున్నారని వారిని ప్రశ్నించాడు. దీంతో మద్యం మత్తులో ఉన్న వీరిద్దరూ అతనితో వాగ్వివాదానికి దిగారు. తమ వెంట తెచ్చుకున్న కత్తితో వెంకటేష్ గౌడ్ కడుపులో పొడిచి అక్కడి నుం చి పరారయ్యారు. స్థానికుల సమాచారంతో సంఘ టనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పట్టించిన బీరుసీసాలు..

వెంకటేష్‌గౌడ్ హత్యను సవాల్‌గా తీసుకున్న పోలీసు లు సంఘటన స్థలంలో లభ్యమైన బీరు బాటిల్స్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. నిందితులు బహదూ ర్‌పల్లిలోని ఓ వైన్ షాప్‌లో కొనుగోలు చేసినట్లు గుర్తించి, అక్కడి సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా మహమ్మద్ మాజీద్ ఖాన్, అహ్మద్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించారు.

కంచి కామాక్షి సన్నిధిలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్: రాష్ట్ర శాసనమండలి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శనివారం తమిళ నాడులోని కంచి కామాక్షి అమ్మ వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనను సత్కరించి తీర్థప్రసా దాలు అందజేశారు.

వాకిటి రాం రెడ్డికి గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ పురస్కారం



పురస్కారాన్ని అందుకుంటున్న వాకిటి రాం రెడ్డి

రంగారెడ్డినగర్: రంగారెడ్డినగర్‌కు చెందిన మానస టూల్‌టెక్ అధినేత, పుడమి రత్న అవార్డు గ్రహీత వాకిటి రాం రెడ్డి గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ పురస్కా రాన్ని అందుకున్నారు. శనివారం బంజారాహి ల్స్‌లోని మినిస్టర్‌క్లబ్‌లో గాంధీ విలువలు నేటి తరా నికి.. అంశంపై గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల పాత్ర, ప్రభుత్వ సహకారంపై సదస్సులో ఆయన ప్రసంగించారు. ఉత్తమ కవితకు గాను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, గాంధీ గ్లోబెల్ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అం దుకున్నారు. కార్యక్రమంలో పాశం యాదగిరి, సం స్థ ప్రధాన కార్యదర్శులు యానాల ప్రభాకర్‌రెడ్డి, గోపాల్, గోనారెడ్డి, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేస్తా

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ కాలనీలో శనివారం బాలా జీనగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీషా బాబూరావు పర్యటించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో టీఆ ర్‌యస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై ఇం టింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఇప్పటికే బాలాజీనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులన్నీ పూర్తయ్యాయని, పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వెంకటేష్ చౌదరి, రంగమోహన్, తిరుప తిరావు, నాగేశ్వరరావు, లక్ష్మీ రాజ్యం, ధనలక్ష్మీ, రాజ్యలక్ష్మి, అరుణ, దినేష్, జాన్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహా, రమణ, సుశీల్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మూసాపేట: మూసాపేటలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సమితి కన్వీనర్ రమణ తెలిపారు. ఉదయం 9 నుం చి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిబిరం కొనసా గుతుందని, సాధారణ చికిత్సలతో పాటు, కంటి, పంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

భారతి అల్ట్రాఫస్ట్‌తో నిర్మాణాలు వేగవంతం



తాపీ మేస్త్రీలకు ప్రమాద బీమా బాండ్లను అందజేస్తున్న భారతి సిమెంట్స్ టెక్నికల్ ఇంజినీర్ నితీష్ యాదవ్

కుత్బుల్లాపూర్: సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదుగుతున్న భారతి సిమెంట్ అల్ట్రాఫస్ట్ పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్‌ను తెలంగాణ రాష్ట్రంలో విడుదల చేసిందని ఆ సంస్థ టెక్నికల్ ఇం జినీర్ నితీష్ యాదవ్ తెలిపారు. శనివారం సూరా రంలోని శ్రీరాయల్ ట్రేడర్ డీలర్ దుకాణంలో తాపీ మేస్త్రీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్ బ్రాండ్‌లతో పోలిస్తే భారతి అల్ట్రాఫస్ట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుందని, భారతి అల్ట్రాఫస్ట్ సిమెంట్ ముఖ్యంగా శ్లాబ్‌లు, ఫిల్లర్లు, బ్రిడ్జిలు, రహదారులకు సరైన ఎంపిక అన్నారు. అల్ట్రాఫాస్ట్ వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందజేస్తామని, స్లాబ్ కాం క్రీట్ సమయంలో నిపుణులైన భారతి సిమెంట్ ఇం జినీర్లు సైట్ వద్దకే వచ్చి సూచనలు, సలహాలు ఇస్తారన్నారు. మార్కెట్లో లభించే ఇతర సిమెంట్ల బ్రాండ్‌లతో పోలిస్తే భారతి అల్ట్రాఫస్ట్ రూ.20 అధికంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 50 మంది తాపీ మేస్త్రీలకు రూ. లక్ష రూపాయల ప్రమాద బీమా బాండ్లను అందచేశారు. డీలర్ సం గమేశ్వర మాట్లాడుతూ భారతి సిమెంట్ సర్వీస్ చాలా వేగంగా ఉంటుందని తెలిపారు. కార్యక్ర మంలో 60 మంది తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ సెంటర్లు ప్రారంభం



పాత వస్తువులను సేకరిస్తున్న దుండిగల్ మున్సిపల్ సిబ్బంది

కుత్బుల్లాపూర్: 'మేరీ లైఫ్ .. మేరీ స్వచ్ఛా షహర్' కార్యక్రమంలో భాగంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో నాలుగు ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) సెంటర్లను అధికారులు అందుబాటులోకి తీసుకు వచ్చారు. శనివారం గాజులరామారం డిప్యూటి కమిషనర్ ప్రశాంతి, ఏఎంహెచ్ఓ ప్రశాంతి సిబ్బందితో కలిసి డివిజన్‌లోని ఉషోదయ కాలనీ, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో మోడల్ మార్కెట్, చింతల్ డివిజన్‌లో భగత్‌సింగ్‌నగర్, సూరారం డివి జన్‌లో షాపూర్‌నగర్ కమిటీహాళ్లల్లో ఆర్ఆర్ఆర్ సెం టర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటిం టికి తిరుగుతూ నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్, పాత ఇనుప సామాను లను ఆర్ఆర్ఆర్ సెంటర్లలో అం దించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

సుభాష్‌నగర్‌లో...

జీడిమెట్ల: వాడి పాడేసిన వస్తువులను రీసైక్లింగ్ చేయడం ద్వారా పార్యావరణాన్ని కాపాడుకో వచ్చని సుభాష్‌నగర్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు పోలె శ్రీకాంత్ అన్నారు. శనివారం సుభాష్‌నగ ర్‌లోని బస్తీ దవాఖానా అవరణలో జీహెచ్ఎంసీ అధ్వర్యంలో రీసైక్లింగ్, రీయూస్, రెడ్యూస్ (ఆర్అ ర్అర్) సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భం గా జీహెచ్ఎంసీ సిబ్బంది రీసైక్లింగ్ వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అడప శేషు, పద్మజారెడ్డి, జీహెచ్ఎంసీ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

దుండిగల్: మేరీ లైఫ్ మేరా స్వచ్ఛా షహర్ కార్యక్ర మంలో భాగంగా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ సత్యనారాయణరావు, వైస్ చైర్మన్ పద్మారావు శనివారం ఆర్ఆర్ఆర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఇళ్లల్లోని పాత బట్టలు, పాత పుస్తకాలు, పాత బొమ్మలు, చెప్పులు, ఇతర వస్తువులను సేక రించి అవసరమున్న వారికి వాటిని అందించడమే ఆర్ఆర్ఆర్ సెంటర్ల ఉద్దేశమన్నారు. కార్యక్రమం లో కౌన్సిలర్లు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్ పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



డిప్యూటీ కమిషనర్ ప్రశాంతికి బొకే అందజేస్తున్న సిబ్బంది



రీసైక్లింగ్ సెంటర్‌ను ప్రారంబిస్తున్న డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్..

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220366
9912348029